ప్రగతి నివేదికలు ఇవ్వాలి

• నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జనవరి 3: జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గత ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు సాధించిన ప్రగతి, చేరుకున్న లక్ష్యాలపై ఒక పేజీ నివేదికను తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సాధించిన ప్రగతిని తప్పనిసరిగా పొందుపరిచి నాలుగు, ఐదు లైన్‌లలో గురువారం సాయంత్రంలోపు అందజేయాలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిపై డాక్యుమెంటరీ తయారు చేసేందుకు అన్ని శాఖల అధికారుల ప్రాతినిధ్యం తప్పనిసరి అని తెలిపారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

• పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

మట్లాడుతున్న పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, జనవరి 3 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానంలో బుధవారం పీజీ మొదటి సంవత్సర విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీయూ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్‌రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలోని అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా లైబ్రరీలో పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. సీనియర్ న్యాయవాది సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ చేయకూడదని, మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు, ఆడిట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ పిండి పవన్‌కుమార్, అడ్వకేట్ రాజ్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

• జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోజనాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల/నవాబ్‌పేట/రాజాపూర్/మిడ్జిల్, జనవరి 3 : విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలంలోని ప్రభుత్వ బాలుర కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల, బాలికల కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారు. అలాగే నవాబ్‌పేట మండలం యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రాజాపూర్, మిడ్జిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పాఠశాలలను పరిశీలించిన నోడల్ అధికారి

జడ్చర్ల టౌన్, జనవరి 3 : మున్సిపాలిటీ పరిధిలోని జడ్చర్ల, కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలలను బుధవారం మండల విద్యాశాఖ నోడల్ అధికారి జగదీశ్‌కుమార్ పరిశీలించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యాబోధనలను గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఎఫ్‌ఎల్‌ఎన్ విధానాలను వివరిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ప్రతినెలా విద్యార్థుల ప్రగతిని తప్పనిసరిగా 26వ తేదీలోగా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేసుకోవాలి

నవాబ్‌పేట, జనవరి 3 : మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం(సింగిల్‌విండో)లో పట్టాదారు రైతులు సభ్యత్వ నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చైర్మన్ మాడెమోని నర్సిములు తెలిపారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 3వ తేదీ నుంచి మార్చి చివరి తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని వివరించారు. ఇప్పటి వరకు సహకార సంఘంలో 6,150 మంది రైతులు సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. తాజాగా ప్రభుత్వం మళ్లీ అవకాశం కల్పించిందని, భూమి పట్టా పొందిన రైతులు రూ.330 సభ్యత్వ రుసుముతోపాటు రూ.500 చెల్లించి సంఘంలో ఖాతా తెరిచి సభ్యత్వం పొందాలన్నారు. అర్హత, ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, రెండు ఫొటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో కార్యాలయంలో సీఈవోను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రతాప్, మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్, సింగిల్‌విండో సీఈవో హన్మంతు, నాయకులు గిరియాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండ్లికి ఆర్థికసాయం

రాజాపూర్, జనవరి 3 : మండలంలోని రంగారెడ్డిగూడకు చెందిన ఆంజనేయులు కూతురు పూజిత వివాహానికి దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. బుధవారం అభిమన్యు యువసేన సభ్యులు పూజిత వివాహ వేడుకకు హాజరై ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, వెంకటేశ్, ప్రశాంత్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆదర్శమూర్తి సావిత్రీబాయిపూలే

• మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, జనవరి 3 : సమాజంలో అసమానతలపై , మహిళల హక్కుల కోసం సావిత్రీబాయి పూలే విశేష కృషి చేశారని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను మహిళా లోకం స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు రఘురాంగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, రమేశ్, మహేశ్, బీఆర్‌ఎస్ నాయకులు మురళి, జంగయ్య, ప్రీతమ్, రఘుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మహెమూద్, బాలు, వీరేశ్, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

జడ్చర్ల మండలంలోని నసుర్లాబాద్ శివాలయంలో నిర్వహించిన దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలో శివలింగం, నందీశ్వర, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపనతోపాటు ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో పార్టీలకతీతంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదయ్య, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, రామకృష్ణగౌడ్, శంకర్, చంద్రయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జనవరి 3: పేట మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రీబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊట్కూర్ మండలంలో ..

ఊట్కూర్, జనవరి 3: మండలకేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పూలే చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఎల్కోటి నారాయణ రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శంకర్, హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, సామాజిక కార్యకర్త నారాయణ పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్, జనవరి 3: మహిళా లోకాన్ని ఏకం చేసేందుకు అలుపెరుగని పోరాటాలు చేసిన యోధురాలిగా సావిత్రీబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని జీహెచ్‌ఎం అనిల్‌గౌడ్ అన్నారు. బుధవారం మక్తల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మక్తల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాగనూర్ మండలంలో..

మాగనూర్ జనవరి 3: మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, మంది పల్లి పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

కృష్ణా మండలంలో..

కృష్ణ, జనవరి 3: మండలంలోని గుడెబల్లూర్ పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాలొన్నారు.

నవాబ్ పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 3 : మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రతాప్, మండల కోఆప్షన్ సభ్యు డు తాహేర్, సింగిల్‌విండో సీఈవో హన్మంతు, నాయకులు గిరియాదవ్, రవీందర్ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జనవరి 3 : సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు ఆంజనేయులు అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్‌నగర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజు, చంద్రశేఖర్, ప్రదీప్, చెన్నప్ప, చిన్ననర్సింహులు, వెంకటేశ్, వాసు, బాలు, కురుమన్న, హన్మంతు పాల్గొన్నారు.

మహ్మద్‌హుస్సేన్‌పల్లి సర్పంచ్‌కు ఉత్తమ అవార్డు

మూసాపేట, డిసెంబర్ 3 : మండలంలోని మహ్మద్‌హుస్సేన్‌పల్లి సర్పంచ్ నిర్మలకు సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డును బుధవారం అందజేశారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉత్తమ అవార్డును నిర్మలకు అందజేశారు.

ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ప్రతిభ

జడ్చర్ల టౌన్, జనవరి 3 : సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ చాటిన జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి.సురేశ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియా చిన్నమ్మ, అధ్యాపకులు అభినందించారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న సురేశ్ పాలమూరు యూనివర్సిటీ జట్టు తరఫున సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తె లిపారు. బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు సురేశ్‌ను అభినందించారు.

కళాశాలలో హాజరుకావాలి

పాలమూరు, జనవరి 3 : గత 2023 సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ కింద పట్టుబడిన విద్యార్థులు ఈనెల 5వ తేదీన వివరణతో హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆల పరామర్శ

బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 3 : కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన దేవరకద్ర మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్‌రెడ్డి సోదరుడు బాల్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు.

పకడ్బందీగా ప్రజాపాలన నిర్వహించాలి

• మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 3 : ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు క్రిస్టియన్‌పల్లిలో ప్రజాపాలన వార్డు సభకు హాజరై దరఖాస్తుల ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు ఫారంలో పూర్తి సమాచారం ఉండాలని, ఇదివరకే పింఛన్ పొందుతున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేస్తారని, డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 22వ వార్డు భగీరథకాలనీలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ దరఖాస్తుల స్వీకరణ పరిశీలించారు. 37, 41, 30, 32, 34, 36 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ దరఖాస్తుల స్వీకరణ పరిశీలించారు.

భూ సేకరణ వేగిరం చేయాలి

మహబూబ్‌నగర్, జనవరి 3 : రహదారుల విస్తరణకు ఎలాంటి అడ్డంకులు లేకుండా భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి వీసీ ద్వారా కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి కలెక్టర్‌తో మాట్లాడారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ భూ సేకరణ విషయమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ ద్వారా మంజూరైన పనులు, రైల్వే ప్రాజెక్టుల కింద భూ సేకరణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. జాతీయ రహదారులతోపాటు ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా భూ సేకరణను చేయాలని సూచించారు. సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేశ్, డిప్యూటీ ఇంజినీర్ రమేశ్‌బాబు ఉన్నారు.

బ్యాంకర్లు ఉదారంగా ఉండాలి..

రైతులకు పంటలకు అందించే ఆర్థికసాయంపై బ్యాంకర్లు ఉదారంగా ఉండాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఉమ్మడి జిల్లా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎక్కువ ఇస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు కింద ఎక్కువ రుణాలు ఇవ్వాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), జనవరి 3 : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నచింతకుంట మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 114 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. అనంతరం చిన్నచింతకుంట మండల మాదాసి కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉషారాణి, స్వప్న పాల్గొన్నారు.

మూసాపేటలో 7,691 దరఖాస్తులు..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 3 : ప్రజాపాలన గ్రామసభలు పారదర్శకంగా సాగుతున్నట్లు డీఆర్‌డీవో యాదయ్య తెలిపారు. అడ్డాకుల మండలంలోని బలీదుపల్లి, కన్మనూరు, వర్నె, ముత్యాలంపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను ఆయన సందర్శించారు. మండలంలో బుధవారం వరకు మొత్తం 7,691 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ తెలిపారు. మహ్మద్‌హుస్సేన్‌పల్లిలో తాసీల్దార్ దరఖాస్తులు స్వీకరించారు. నిజాలాపూర్‌లో ఎంపీడీవో స్వరూప ప్రారంభించారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, జనవరి 3 : మండలంలోని బల్సుపల్లి, బస్వాపూర్, చిన్నరాజమూర్, నార్లోనికుంట గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. బుధవారం 793 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో..

జడ్చర్ల టౌన్, జనవరి 3 : మున్సిపాలిటీ పరిధిలోని 19, 20, 21, 22వ వార్డుల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ పర్యవేక్షణలో నిమ్మబావిగడ్డ, ఎస్వీపీ నగర్‌కాలనీల్లో దరఖాస్తులు స్వీకరించారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 3 : మండలంలోని మొదంపల్లిలో 145, ఏడుగుంటలతండాలో 269, వీరన్నపల్లిలో 487, నేరళ్లపల్లిలో 370 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు.

పాలమూరు మండలంలో..

పాలమూరు, జనవరి 3 : మండలంలోని కోడూరు, చౌదర్‌పల్లి, ఇప్పలపల్లి, గాజులపేటలో ప్రజాపాలన దరఖాస్తులు తాసీల్దార్ సుందర్‌రాజ్ స్వీకరించారు. బుధవారం 2,518 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 3 : మండలంలోని సిద్దోటం, కూచూర్, దేపల్లి, ఊరంచుతండా, రేకులచౌడాపూర్, బంగరంపల్లి, మల్కాపూర్ గ్రామాల్లో బుధవారం 2,249 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, జనవరి 3 : ప్రజాపాలనలో భాగంగా మంగళవారం మండలంలోని చొక్కంపేటలో 192, అగ్రహారంలో 151తోపాటు పొట్లపల్లిలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించినట్లు తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఓబ్లాపూర్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఊట్కూర్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అర్హులందరికీ అందుతాయని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఓబ్లాపూర్, అమీన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఓబ్లాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌కుమార్, తాసీల్దార్ శివశ్రీనివాస్, సర్పంచులు శంకరమ్మ, యశోదమ్మ, మాజీ విండో చైర్మన్ పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జనవరి 3: పేట మండలంలోని అంత్వార్, అప్పక్‌పల్లి, ఏక్లాస్‌పూర్, శాసన్‌పల్లి, బైరంకొండ, అమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, డీటీ నారాయణ, ఎంపీవో దరఖాస్తులు స్వీకరించారు.

దరఖాస్తుల కొరత లేకుండా చూడాలి

మక్తల్ టౌన్ జనవరి 3: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు దరఖాస్తుల కొరత లేకుండా చూడాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని ఖానాపూర్‌లో గ్రామసభకు వెళ్లి పరిశీలించారు. తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని చెప్పారు. ఉదయం 8గంటల నుంచి 6గంటల వరకు కచ్చితంగా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జాన్‌సుధాకర్ ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ సువర్ణరాజ్, వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, సిబ్బంది ఉన్నారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

పీహెచ్‌సీ సిబ్బందికి సూచనలుచేస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

ఊట్కూర్, జనవరి 3: చికిత్స కోసం దవాఖానాకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అదనపుకలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ దవాఖానాను సందర్శించిన ఆయన వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, దవాఖాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులతో మాట్లాడి ఓపీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, జనవరి 3: ఉపాధి హామీ పథకంలో ఖాళీగా ఉన్న ఆస్పిరేషన్ బ్లాక్ ఫెల్లో(1) పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఆర్డీవో గోపాల్‌నాయక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సోషియాలజీ లేదా ఎంఎస్‌డబ్ల్యూలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి 18 నుంచి 44ఏళ్లలోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 13వ తేదీలోపు తమ దరఖాస్తులను డీఆర్డీవో కార్యాలయం అందజేయాలని కోరారు.

పనితీరు మెరుగుపర్చుకోవాలి : ఎస్పీ

నారాయణపేట, జనవరి 3: గత ఏడాది అనుభవాలతో నూతన సంవత్సరంలో పనితీరును మెరుగుపరచుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి న్యూ ఇయర్ కేక్‌కట్ చేశారు. ప్రజలకు, పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని, సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎస్‌బీ సీఐ శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

జోరుగా ఫేక్ దరఖాస్తుల దందా

మక్తల్, జనవరి 3: రేషన్‌కార్డుల కోసం ప్రభుత్వం ఎలాంటి దరఖాస్తులను జారీ చేయకపోయినా జిరాక్స్ సెంటర్లలో కొందరు ఫేక్ దరఖాస్తులను విక్రయిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేషన్ కార్డుల కోసం ఎలాంటి దరఖాస్తు ఫారాలను ప్రభుత్వం జారీ చేయలేదని ప్రకటించినప్పటికీ, యథేచ్ఛగా ఫేక్ రేషన్ దరఖాస్తు ఫామ్‌లను ఒకటి రూ.8-10 వరకు విక్రయించడం గమనార్హం. వీటిని నింపి ఇస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదిలావుండగా ప్రభుత్వం చేపట్టి న 6 గ్యారెంటీలలో ప్రస్తుతం 5 గ్యారెంటీలకు దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఈ దరఖాస్తులు కూడా కొందరు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, నింపి ఆన్‌లైన్ విధానంలో పంపిస్తున్నారు. ఆన్‌లైన్ చేయడానికి ఒక్కో దరఖాస్తు ఫామ్‌కు రూ.50 వరకు తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

నేత్రపర్వంగా అయ్యప్ప మహాపూజ

నారాయణపేట టౌన్, జనవరి 3: పట్టణంలోని బసవేశ్వరస్వామి దేవాలయం వద్ద బుధవారం శబరిపీఠం గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి 32వ మహాపూజను శరణుఘోషలు, భజన సంకీర్తనల మధ్య వైభవంగా నిర్వహించారు. అంతకుముందు బారంబావి శివాలయం నుంచి పురవీధుల గుండా ఆట పాటలు, మేళతాళాల మధ్య కలశం, పూర్ణపుష్కలం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు అప్పి, భీమయ్య, వెంకటేశ్, కిశోర్‌గౌడ్, శంకర్‌రెడ్డి, మనోహర్‌ప్రసాద్ గౌడ్, చంద్రకాంత్, సరాఫ్‌నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సర్టిఫికెట్ అందజేస్తున్న కార్మిక శాఖ అధికారి, ప్రిన్సిపాల్

నారాయణపేట, జనవరి 3: సెట్విన్, తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందించే ఉచిత ఆన్‌లైన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెట్విన్, తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించి కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 46 కోర్సుల్లో యాప్ ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తారని అన్నారు. అనంతరం 135 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, సూరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

భర్త కొట్టాడని మహిళ అదృశ్యం

నవాబ్‌పేట, జనవరి 3 : మండలంలోని గురుకుంటకు చెందిన మాల అనసూయ(36) భర్త కొట్టాడని ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ కథనం ప్రకారం.. గురుకుంటకు చెందిన అనసూయ భర్త అర్జునయ్య ఈనెల 2వ తేదీన కుటుంబ విషయంలో గొడవపడ్డారు. ఈ క్రమంలోనే భర్త కొట్టడంతో మనస్తాపానికి గురై ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. రెండ్రోజులుగా కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. తమ్ముడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాలానగర్, జనవరి 3 : మండలంలోని ఉడిత్యాలకు చెందిన మణెమ్మ(75) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. అలాగే రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ నర్సింగ్‌రావు బాధిత కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

మిడ్జిల్, జనవరి 3 : పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ అల్వాల్‌రెడ్డి పెద్ద కుమారుడు భానుప్రకాశ్‌రెడ్డి మూడు రోజుల కిందట మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వెల్కిచర్లలో..

భూత్పూర్, జనవరి 3 : మండలంలోని వెల్కిచర్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి బుధవారం బాధితుడిని పరామర్శించారు.